క్లుప్తంగా

వైకుంఠధామం నేలమట్టంపై పోలీసుల విచారణ



హసన్‌పర్తి: చింతగట్టు క్యాంపు సమీపంలోని ఎస్సారెస్పీ కాల్వ కట్టపై నిర్మించిన వైకుంఠ ధామం నేలమట్టంపై పోలీసులు గురువారం విచారణ చేపట్టారు. ఇటీవల వైకుంఠ ధామాన్ని గుర్తు తెలియని వ్యక్తులు నేలమట్టం చేశారన్న స్థానికుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని స్థానిక ఎస్సై శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యుడు మూల దేవేందర్, పాడి గణపతిరెడ్డి, నంది శ్రీనివాస్, చకిలం చంద్రశేఖర్ రావు, చిట్యాల భిక్షపతి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదు అప్పగింత



వరంగల్ క్రైం: సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరానగర్ ఏటీఎం వద్ద పోగొట్టుకున్న నగదును తిరిగి బాధితుడికి అప్పగించినట్లు సుబేదారి ఇన్‌స్పెక్టర్ మేకల రంజిత్‌కుమార్ తెలిపారు. హనుమకొండకు చెందిన గుండాల శ్రీనివాస్‌రావు నాలుగు రోజుల క్రితం ఏటీఎం నుంచి డబ్బులు డ్రా చేసి రూ.10 వేలను అక్కడే పోగొట్టుకున్నాడు. ఆ తర్వాత ఏటీఎం వద్దకు వచ్చిన దుంపేటి రాముకు ఆ డబ్బులు దొరకగా, పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఈ మేరకు సీసీ కెమెరాల ద్వారా బాధితుడిని గుర్తించి గురువారం డబ్బులు అందజేసినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఐదుగురికి జైలు

కాజీపేట: మోతాదుకు మించి మద్యం తాగి ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఐదుగురు వ్యక్తులకు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప 2 రోజుల జైలుశిక్ష ఖరారు చేసినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలిపారు. ఆయన కథనం ప్రకారం పట్టణంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా 25 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి, వారిని కోర్టులో గురువారం హాజరు పర్చగా ఐదుగురికి జైలు, 20 మందికి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

చైల్డ్ హోంకు బాలుడి తరలింపు

ఖిలా వరంగల్: సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌లో ఉండడం ఇష్టంలేక తల్లిదండ్రులకు ధైర్యంగా చెప్పుకోలేక ఓ బాలుడు పారిపోయి మహబూబాబాద్ రైల్వేస్టేషన్‌లో గురువారం ఉదయం రైలు ఎక్కి వరంగల్ ప్లాట్ ఫారంపై దిగాడు. ఆ సమయంలో వరంగల్ ప్లాట్‌ఫారంపై పెట్రోలింగ్ నిర్వహిస్తున్న జీఆర్పీ పోలీసులు ఆ బాలుడిని అదుపులోకి తీసుకుని వివరాలు తెలుసుకున్నారు. అనంతరం హనుమకొండలోని చైల్డ్ హోం కోఆర్డినేటర్ కల్పనకు అప్పగించినట్లు కాజీపేట జీఆర్పీ ఇన్‌స్పెక్టర్ వద్దె నరేష్ కుమార్ వివరించారు.

బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం కార్యాలయం ప్రారంభం



హన్మకొండ చౌరస్తా: హనుమకొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బీసీ ఇంటెలెక్చువల్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాలయాన్ని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు గురువారం ప్రారంభించారు. అనంతరం బీసీ మేధావుల వేదిక జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిరంజీవులు మాట్లాడారు. బీసీలు ఏకమై సొంత పార్టీని స్థాపించుకుని రాజ్యాధికారాన్ని సాధించుకోవాలన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ వెంకటనారాయణ, ప్రొఫెసర్ బెనర్జీ, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సురేష్, కొమురయ్య, డాక్టర్ కృష్ణ, పరశురాములు, శ్రీనివాస్, రాములు, సూర్యకిరణ్, ప్రసాద్, సరోజ, నవ్య, పద్మ, రమ్య, అరుణ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

హన్మకొండ చౌరస్తా: కాపువాడలోని పార్వతిపుత్ర గజానన మండలి, మున్నూరుకాపు యూత్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. రాత్రి 8 నుంచి అర్ధరాత్రి 12గంటల వరకు లక్ష్మీనారాయణ భాగవతార్ ఆధ్వర్యంలో సాగిన హరికథ ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా భాగవతార్ బొడిగె లక్ష్మీనారాయణ, సంగీత విద్వాంసులు పండిట్ జితేందర్‌శర్మ, పరంజ్యోతిని గజానన మండలి పెద్దలు బక్కి వేణుగోపాల్, మందాటి మహేందర్, కృష్ణమాచార్యులు, శ్రీనివాస్ సన్మానించారు. కార్యక్రమంలో బక్కి సాయి, మందాటి సాయిరూప్, ఎల్లారెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

డీజే సౌండ్స్ నిర్వాహకులపై కేసు

మడికొండ: డీజే సౌండ్స్ నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు మడికొండ పోలీసులు తెలిపారు. మడికొండ ఇండస్ట్రీయల్ ఏరియాలోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో అధిక సౌండ్స్‌తో డీజే వినియోగిస్తున్నట్లు సమాచారం మేరకు కంపెనీ యాజమాన్యంపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంమోహన్ తెలిపారు.

నేడు గురు పూజోత్సవం

- ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు అవార్డుల ప్రదానం



విద్యారణ్యపురి: గురు పూజోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ కలెక్టరేట్‌లోని ఐడీఓసీ హాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవాన్ని ఈనెల 5న ఉదయం నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను డీఈఓ వాసంతి గురువారం విడుదల చేశారు. అవార్డుల ప్రదానోత్సవంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ, అధికారులు పాల్గొననున్నారని సంబంధిత అధికారులు తెలిపారు.

హనుమకొండ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు

ఎల్.రాజేష్‌కుమార్ (ఎంఈఓ, హెచ్‌ఎం, జెడ్పీహెచ్ఎస్, దామెర), ఎ.మాధవి (హెచ్‌ఎం, జెడ్పీహెచ్ఎస్, నేరేడుపల్లి), వి.వాణి (హెచ్‌ఎం, జెడ్పీహెచ్ఎస్ (జి), ఉప్పల్), ఎం.అనురాధ (ఎస్‌ఏ, హిందీ, జెడ్పీహెచ్‌ఎస్, అక్కంపేట), పి.మల్లికార్జున్ (ఎస్‌ఏ, మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్, అక్కంపేట), పి.శేఖర్ బాబు (ఎస్‌ఏ, ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్(జి), శాయంపేట), ఎస్‌డీ కౌసర్ ఉన్నిసాబేగం (ఎస్‌ఏ, హిందీ, జెడ్పీహెచ్‌ఎస్, తరాలపల్లి), కె.నర్సయ్య (ఎస్‌ఏ, సోషల్, జీహెచ్‌ఎస్ మర్కజీ), సీహెచ్ సమత (ఎస్‌ఏ, హిందీ, జెడ్పీహెచ్‌ఎస్, ఆత్మకూరు), పి.వసంత (ఎస్‌ఏ, సోషల్, జెడ్పీహెచ్‌ఎస్, ఆత్మకూరు), బి.కృష్ణవేణి (ఎస్‌ఏ బయోసైన్స్, జీహెచ్‌ఎస్ వడ్డెపల్లి), హెచ్.రాజన్న (ఎస్‌ఏ, మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్, సిద్దాపూర్), జి.శ్రీధర్ (ఎస్‌ఏ, మ్యాథ్స్, ఎంపీయూపీఎస్, జయగిరి), కె.విజయశ్రీ (ఎస్‌ఏ, తెలుగు, జెడ్పీహెచ్‌ఎస్, తరాలపల్లి), ఎస్.ఉదయశ్రీ (ఎస్‌ఏ, తెలుగు, జెడ్పీహెచ్‌ఎస్(బి), శాయంపేట), పి.మైసయ్య (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జెడ్పీహెచ్‌ఎస్, మల్లక్కపల్లి), పి.చంద్రమోహన్ (ఎస్‌ఏ, బయోసైన్స్, జీహెచ్‌ఎస్, శాయంపేట జాగీర్, కాజీపేట), ఎం.సురేష్‌బాబు (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జెడ్పీహెచ్‌ఎస్, నారాయణగిరి), ఎ.రాణి సంయుతదేవి (ఎస్‌ఏ, ఇంగ్లిష్, జెడ్పీహెచ్‌ఎస్, భీమారం), ఎం.మనోహర్ (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జీహెచ్‌ఎస్, మర్కజీ), పి.మాధవి (ఎస్‌ఏ, బయోసైన్స్, ఎంపీయూపీఎస్, ఎల్కతుర్తి), జి.నర్సయ్య (ఎస్‌ఏ, మ్యాథ్స్, జెడ్పీహెచ్‌ఎస్, కొండపర్తి), సీహెచ్.శ్రీనివాస్ (జెడ్పీహెచ్‌ఎస్ ఒంటిమామిడిపల్లి), ఎ.భాగ్యలక్ష్మి ఎస్‌జీటీ ఎంపీపీఎస్ (బి) ధర్మసాగర్, ఎస్‌కే గౌస్‌పాషా (ఎల్‌పీ, హిందీ, ఎంపీయూపీఎస్, కోమటిపల్లి).

నామినేటెడ్ అవార్డులు

ఎన్.విజయకుమార్ (ఎంఈఓ, ఆత్మకూరు), ఎం.సునీతరాణి (ఎంఈఓ, భీమదేవరపల్లి), ఎన్.శ్రీనివాస్ (ఎస్‌ఏ, ఫిజికల్ ఎడ్యుకేషన్, జెడ్పీహెచ్‌ఎస్, నారాయణగిరి), పి.రాజు (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, నడికూడ), డి.కోమల్‌రెడ్డి (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, మడికొండ), సీహెచ్ లింగరావు (ఎస్‌జీటీ, ఎంపీపీఎస్, కడిపికొండ), ఎ.ఉపేందర్‌రెడ్డి (ఎస్‌జీటీ, పీఎంశ్రీ, ఎంపీపీఎస్, అక్కంపేట), ఎం.మాధవి (స్పెషల్ ఆఫీసర్, కేజీబీవీ, ధర్మసాగర్), డి.పావని (పీజీసీఆర్‌టీ, కేజీబీవీ, ఐనవోలు), ఎ.ఊర్మిల (సీఆర్‌టీ, కేజీబీవీ, వేలేరు), ఎండీ అన్వర్‌పాషా (టీజీటీ తెలుగు, టీజీఎంఎస్, భీమదేవరపల్లి), ఎస్.నాగేంద్రబాబు (ఎంఐఎస్ కోఆర్డినేటర్, ఎంఆర్‌సీ, కమలాపూర్), ఎస్.రఘుబాబు (ఐఈఆర్‌పీ, ఎంఆర్‌సీ, భీమదేవరపల్లి), కె.రమేష్ (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్, దేవన్నపేట కాంప్లెక్స్), జె.శ్రీలత (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్ (జి), పరకాల కాంప్లెక్స్), ఎండీ షఫీ (సీఆర్‌పీ, జీహెచ్‌ఎస్ ప్రాక్టీసింగ్ స్కూల్, లష్కర్ బజార్), ఎ.రాజు (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్, దామెర), ఎ.రానుప (సీఆర్‌పీ, జెడ్పీహెచ్‌ఎస్, పెద్ద పెండ్యాల కాంప్లెక్స్).

ప్రైవేట్ స్కూళ్లు..

డి.శంకర్ (కరస్పాండెంట్, కాకతీయ హైస్కూల్, హనుమకొండ), బి.శ్రీనివాస్ (కరస్పాండెంట్, ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్, పరకాల), కె.వాసుదేవరెడ్డి (కరస్పాండెంట్, మాస్టర్ మైండ్ హైస్కూల్, పలివేల్పుల), ఎం.రజిత (కరస్పాండెంట్, సిలోమ్ పబ్లిక్ స్కూల్, కొత్తకొండ), ఆర్.హరిత (కరస్పాండెంట్, ఎలైట్ ది స్కూల్, 100 ఫీట్ రోడ్డు, హనుమకొండ).

వరంగల్‌లో 68 మందికి..

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఖిలా వరంగల్ మండలం ఉర్సుగుట్ట సమీపంలోని ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వరంగల్ డీఈఓ రంగయ్యనాయుడు తెలిపారు. జిల్లాలో 52 మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, 16 మంది ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను ఉత్తమ టీచర్లుగా ఎంపిక చేసి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్, పాఠశాల విద్యాశాఖ ఆర్‌జేడీ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

సమాజంలో గురువులదే కీలక పాత్ర



మాట్లాడుతున్న ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



కేయూలోని విద్యాకళాశాలలో..

కాజీపేట: విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమిడిలోని మహాత్మా జ్యోతిబా పూలే మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌సీఓ రాజ్‌కుమార్, ప్రిన్సిపాల్ సునీత పాల్గొన్నారు.

కేయూ విద్యాకళాశాలలో..

కేయూ క్యాంపస్: కేయూలోని విద్యాకళాశాల ఆవరణలోని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి కేయూ వీసీ ప్రొఫెసర్ ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, అధ్యాపకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేయూ తెలుగు విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ విభాగం అధిపతి డాక్టర్ లింగయ్య, పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సదాశివుడు పాల్గొన్నారు.

కడిపికొండలో టీచర్స్ డే వేడుకలు

కాజీపేట అర్బన్: కడిపికొండలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు చుంచుకాల లింగారావు, జమీలాబేగం, సభద్రను విద్యార్థులు సన్మానించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కాజీపేట: ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బాలిక ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయురాలు రూత్ అనిత, ఉపాధ్యాయురాలు ప్రసూన, సోమిడి ఉపాధ్యాయురాలు కె.శోభారాణిని మండల విద్యాశాఖ అధికారి మనోజ్ కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కడిపికొండ ప్రభుత్వ పాఠశాలలో..



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ

యూరియా కోసం బారులు



యూరియా కోసం పడిగాపులు కాస్తున్న రైతులు

హసన్‌పర్తి: రైతులకు యూరియా కష్టాలు తీరడం లేదు. హసన్‌పర్తి మండలం సిద్దాపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద తెల్లవారుజామున నుంచే చెప్పులు లైన్‌లో పెట్టి యూరియా కోసం ఎదురుచూశారు. సుమారు ఐదు వందల మంది క్యూ కట్టగా, సగం మందికి కూడా యూరియా అందలేదని రైతులు తెలిపారు. యూరియా కోసం వచ్చిన రైతుల క్యూలైన్ తప్పింది. దీంతో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

సేవాభావాన్ని పెంపొందించుకోవాలి

మామునూరు: ఎన్‌సీసీ కేడెట్లు సేవాభావాన్ని పెంపొందించుకోవాలని గ్రూప్ కమాండెంట్ కల్నల్ సచిన్ అన్నారావు అన్నారు. ఖిలా వరంల్ మండలం మామునూరు గ్రామంలోని పోలీసు శిక్షణ కళాశాల ప్రాంగణంలో ఎన్‌సీసీ 10వ బాలికల బెటాలియన్ కమాండెంట్ ఎస్‌ఎస్ రామదురై ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు గురువారం మూడోరోజుకు చేరుకుంది. ఎన్‌సీసీ శిక్షణ క్యాంపును అన్నారావు సందర్శించి ఫైరింగ్ శిక్షణను పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

కాజీపేట రూరల్: రైల్వే మల్టీపుల్ కోచ్ ఫ్యాక్టరీ యూనిట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధిత కుటుంబాలకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని కాజీపేట మండలం అయోధ్యపురం గ్రామస్తులు కోరారు. ఈ మేరకు హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్‌ను మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయోధ్యపురం మాజీ సర్పంచ్ గాదం యాదగిరి, బాధితులు మాట్లాడుతూ కాజీపేట రైల్వే మ్యానుఫాక్చరింగ్ యూనిట్ కోసం 154.8 ఎకరాల భూములను ధారాదత్తం చేసినట్లు తెలిపారు. రైల్వే యూనిట్‌లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఆర్‌ఆర్ పద్ధతిలో ఉద్యోగావకాశం కల్పిస్తామని గత జూలై 19న రైల్వే యూనిట్ తనిఖీ నిమిత్తం వచ్చిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి హామీ ఇచ్చారని భూ బాధితులు గుర్తుచేశారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఎంజీఎం: జిల్లాలో మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు ఈ ఏడాది జూలై, ఆగస్టు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు హనుమకొండ డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలని, అలాగే ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో డీపీఎం యూ యూనిట్ జిల్లా ఉద్యోగులు డీపీఓ రుక్ముద్దీన్, డీఏఎం అనూష, వినోద్, రెహమాన్, శిరీష, రాకేష్, జ్యోతి, విజయ్, కిరణ్, జ్యోతి, డీపీఎం యూనిట్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సార్'లో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం అన్నాసాగరం శివారులోని ఎస్సార్ యూనివర్సిటీలో గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎస్సార్ యూనివర్సిటీ ఎన్‌సీసీ యూనిట్, ఇండియన్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ దీపక్ గార్గ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రక్తదానం ఓ మహోన్నతమైన సేవా కార్యక్రమంగా అభివర్ణించారు. సమాజన సేవలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ ఏవీవీ.సుధాకర్, రెడ్ క్రాస్ కమిటీ సభ్యుడు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా


పేపర్ బాయ్స్‌కు సన్మానం

హసన్‌పర్తి: వివిధ దినపత్రికలను సకాలంలో పాఠకులకు చేరవేస్తున్న పేపర్ బాయ్స్‌లను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. వాసవి క్లబ్ వారోత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్‌రావు, వాసవి క్లబ్ హసన్‌పర్తి అధ్యక్షుడు నాగేందర్, కార్యదర్శి పురవర్ధన్, కోశాధికారి మాధవ్, మాజీ అధ్యక్షులు భీష్మనాథం, శ్యాంసుందర్, నాగమళ్ల సుధీర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోటిజప దీక్షలు

కాజీపేట: కాజీపేట స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో గణపతి గురుస్వామి ఐనవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో గురువారం ఓం ఘంఘం గణపతయే నమః అనే కోటి నామార్చన పూజలు సాగాయి. కల్యాణోత్సవం, నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గణపతి దీక్షాపరులు 24గంటల పాటు చేపట్టిన ఏకాహం వేడుకలు కొనసాగాయి. మహిళలు శ్వేతార్క మూలగణపతి మూలమంత్రాలను 108సార్లు పారాయణం చేశారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు అయిన వోలు వెంకటేశ్వర్లు శర్మ ఆధ్వర్యంలో సామూహికంగా మృత్యుంజయ హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్, దేవులపల్లి సదానందం, శనిగరపు రాజ్‌మోహన్, మణిదీప్, రవి, అచ్యుత్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా రాజేందర్



మడికొండ: జాతీయ మాల మహానాడు వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తంపుల రాజేందర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ తెలిపారు. ఈ మేరకు రాజేందర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

కాంగ్రెస్ లక్ష్మిగణపతి కాలనీ కమిటీ ఎన్నిక

వరంగల్ చౌరస్తా: 14వ డివిజన్‌లోని లక్ష్మీగణపతి కాలనీ కాంగ్రెస్ కమిటీని నాయకుడు చిలువేరు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పోరండ్ల ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా కొమురయ్య, ప్రధాన కార్యదర్శిగా గోగికార్ కృష్ణ, సహాయ కార్యదర్శిగా మిట్టపెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి పుట్ట నవీన్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

మడికొండ: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మడికొండలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం వర్ధన్నపేట మండల కేంద్రానికి చెందిన నాగరాజు.. ద్విచక్ర వాహనంపై కాజీపేట నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నాడు. మడికొండ ఖండాల దాబా సమీపంలో యూటర్న్ తీసుకుంటున్న కారు డ్రైవర్ నాగరాజును ఢీ కొట్టాడు. ఈ సంఘటనలో నాగరాజు కుడి చేయి విరగగా, చికిత్స నిమిత్తం 108లో ఎంజీఎం ఆస్పత్రికి స్థానికులు తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని మడికొండ పోలీసులు తెలిపారు.

మాజీ జెడ్పీటీసీకి పరామర్శ

హసన్‌పర్తి: హసన్‌పర్తి మాజీ జెడ్పీటీసీ కొత్తకొండ సుభాష్‌ను మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ గురువారం పరామర్శించారు. సుభాష్ తల్లి కొత్తకొండ ఉపేంద్ర మృతిచెందగా, జయగిరిలోని ఆయన స్వగృహానికి వెళ్లి ఉపేంద్ర మృతదేహం వద్ద నివాళులర్పించారు. సుభాష్‌ను పరామర్శించిన వారిలో పీఏసీఎస్ చైర్మన్లు జక్కు రమేష్, వనంరెడ్డి, మాజీ జెడ్పీటీ రేనుకుంట్ల సునీత, మాజీ ఎంపీటీసీ ఇంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

దుర్గేశ్వరస్వామి దేవాలయాన్ని తెరిపించాలి

హన్మకొండ కల్చరల్: వరంగల్‌లోని దుర్గేశ్వరస్వామి దేవాలయంలో గతవారం రోజులుగా మూసివేయబడిందని తిరిగి తెరిపించాలని భక్తులు కోరారు. ఈ మేరకు వరంగల్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు గురువారం విజ్ఞప్తి చేశారు.

ఆర్థిక సాధికారతకు కృషి

కేయూ క్యాంపస్: ఔత్సాహిక యువతులు, మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు ది గర్ల్స్ బాస్ ప్రోగ్రాం అని హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జ్యోతి అన్నారు. లాంచ్ గర్ల్స్ సంస్థ ఆధ్వర్యంలో గర్ల్స్ బాస్ ప్రోగ్రాంను మూడు రోజులుగా నిర్వహించారు. గురువారం ముగింపు సమావేశంలో సంస్థ ప్రతినిధులు నేహాసాహు, సుస్మిత, మహిళా సాధికారిత సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మి, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న ఆర్డీఓ రమేష్‌రాథోడ్



పరిశీలిస్తున్న ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ మధుసూదన్

హసన్‌పర్తి: వినాయక విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను ఆర్డీఓ రమేష్ రాథోడ్ గురువారం పరిశీలించారు. నిమజ్జనం కోసం ఎంపిక చేసిన హసన్‌పర్తి, భీమారం చెరువులను సందర్శించారు. కట్టకు ఇరువైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఆర్ఐ ఫాజిల్ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాల్లో అంతరాయం కలగొద్దు

కాజీపేట అర్బన్: వినాయక నిమజ్జనం చేసే ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు చోటు చేసుకోకుండా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని ఎన్పీడీసీఎల్ ఆపరేషన్ డైరెక్టర్ టి.మధుసూదన్ సూచించారు. వినాయ విగ్రహాలను నిమజ్జనం చేసే సిద్దేశ్వరం గుండం, బంధం చెరువు ప్రాంతాలను ఆయన గురువారం సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. హనుమకొండ డీఈ సాంబరెడ్డి, ఏడీఈ మల్లికార్జున్ పాల్గొన్నారు.



మడికొండ: రాంపూర్‌లో వినాయక నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్

మడికొండ రాంపూర్‌లో..

మడికొండ: 46వ డివిజన్ రాంపూర్‌లో వినాయక నిమజ్జన ఏర్పాట్లను ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు నర్సింహరావు, జాన్‌పాషా, స్థానిక నాయకుడు మునిగాల కరుణాకర్, శానిటరీ జవాన్ వర్ధన్, పోలీసు సిబ్బంది కర్ణాకర్, తదితరులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్లాస్టిక్ రహిత కాలనీగా ఆదర్శ కాలనీ

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

నయీంనగర్: ప్లాస్టిక్ రహిత కాలనీగా ఆదర్శ కాలనీ నిలవడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొనియాడారు. 53వ డివిజన్ ఆదర్శకాలనీలో స్టీల్ బ్యాంక్‌ను బుధవారం రాత్రి ప్రారంభించి మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఆదర్శ కాలనీవాసులు స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. స్టీల్ బ్యాంక్ ఏర్పాటుకు సహకరించిన మాడ హరిత, దేవేందర్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు తూడి విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల వేణు, ఇంద్రసేనారెడ్డి, సంజీవ రెడ్డి, పున్నం శ్రీను తేరాల యుగంధర్, రమణయ్య, బాబా, మహేందర్, అజీజ్, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సవరణలపై బీజేపీ హర్షం



క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

వరంగల్ చౌరస్తా: పేదలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ సవరణలపై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్రపటాలకు వరంగల్ చౌరస్తాలో గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రధాని నరేంద్ర మోదీ ముందుకు సాగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బన్న ప్రభాకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళీకృష్ణ, గోగికార్ అనిల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న సోమన్న మాదిగ

కాజీపేట అర్బన్: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ సూచించారు. హనుమకొండ హరిత కాకతీయ హోటల్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు వికలాంగులకు రూ.6వేలు, పింఛన్‌దారులకు రూ.4 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి రూ.15 వేలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుకుమార్ మాదిగ, శివ, వెంకటస్వామి, స్వామి, మల్లేషం, ప్రభాకర్, భిక్షపతి, రజిత, సంపత్ ముదిరాజ్, రాజేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

గణపతి నవరాత్రోత్సవాలు



దేశాయిపేట రోడ్డు శ్రీనివాసనగర్ కాలనీలో 126 రకాల మహానైవేద్యం పెట్టిన మహిళలు



వరంగల్ లక్ష్మీగణపతి కాలనీలో గణనాథుడికి 108 రకాల నైవేద్యం పెట్టిన భక్తులు



హసన్‌పర్తి: 55వ డివిజన్ భీమారంలో పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు



శివనగర్‌లోని మెట్ల బావి వద్ద వినాయకుడి ఉత్సవ కమిటీ ప్రతినిధులు



58వ డివిజన్ రాఘవేంద్ర కాలనీలో..